# నూతన గ్రామానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేరు






శుక్రవారం 14 ఆగస్టు 2026 పేజీలు : 8

# ఆదిలాబాద్ ఐటీఐలో ఘనంగా జాబ్ మేళా




యువత ప్రైవేట్ రంగంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడ కుండా ప్రైవేట్ రంగంలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవి తంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా యువతకు సూచించారు.గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఐటీఐ కళా శాల ప్రాంగణంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.

# ప్రభుత్వ విద్యాసంస్థను బలోపేతం చేస్తున్నాం




ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా విద్యాధికారులు, మండల విద్యాధికారుల

# పీహెచ్‌సీల్లో ఆధునిక పరికరాలతో పరీక్షలు

మారుమూల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత



# క్రీడలతో విద్యార్థుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెంపొందుతుంది




మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్

మంచిర్యాల ఐటీఐలో ఘనంగా ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్

# మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పౌష్టికాహార కిట్ల పంపిణీ**





**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. గురువారం బెల్లంపల్లి ఏరియా 100 పడకల ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియాతో పాటు పరిసర మండలాలకు చెందిన 15 మంది నిరుపేద క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్--నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న క్షయ నిర్మూలన కార్యక్రమానికి సహకరిస్తూ లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఎన్జీవోలు, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందిస్తున్నామని తెలిపారు. పేదరికంలో ఉన్న టీబీ బాధితులకు పౌష్టికాహారం అందించి, వారు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి చికిత్సలో మందులతో పాటు సమతుల్యమైన, బలమైన పౌష్టికాహారం ఎంతో ముఖ్యమన్నారు. మరింత మంది నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకుని టీబీ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, సీహెచ్ఓలు పుట్ట సత్తయ్య, నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శంకర్, క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమం కోఆర్డినేటర్ శ్రీపెల్లి శశికాంత్, మధుబాబు, అకౌంటెంట్ మురళి, ల్యాబ్ టెక్నీషియన్ యాదవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ బెల్లంపల్లి అధ్యక్షులు, సభ్యులు కుక్కల నర్సయ్య, మెరుగు ప్రభాకర్, రాజమల్లు, రమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ, చికిత్స, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# మారుపేర్ల పెండింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**కొత్తగూడెం హెడ్ఆఫీస్ ఎదుట రిలే నిరాహార దీక్షకు టీఎన్టీయూసీ సంపూర్ణ మద్దతు**



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుని మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాల కల్పనలో నెలకొన్న మారుపేర్ల సమస్యతో పాటు విజిలెన్స్ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం హెడ్ఆఫీస్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సింగరేణి కాలరీస్ లెవెల్ యూనియన్ టీఎన్టీయూసీ నాయ కులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు . బెల్లంపల్లిలోని టీఎన్టీ యూసీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సింగరేణిలో సుమారు 35 సంవత్సరాల పాటు సేవలందించిన కార్మికులు తమ పిల్లలకు ఉద్యోగాలు లభిస్తాయనే ఆశతో ఎదురుచూస్తూ తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలు సైతం గత 12 సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. గతంలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు, ప్రస్తుతం గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ లు ఇచ్చినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని అన్నా రు. కార్మికులు, వారి పిల్లలు ఎన్నో ఏళ్లుగా యాజమాన్యం, కార్మిక సంఘాల చుట్టూ తిరుగుతూ అలసిపోయారని అన్నారు. ఈ సమ స్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని టీఎన్టీ యూసీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి అర్హులైన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కొంతమంది కార్మికుల పిల్లలు మృతి చెందిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని, వారి కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా అందించాలని టీఎన్టీయూసీ డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు . కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించే వరకు, మారుపేర్ల సమస్యతో పాటు విజిలెన్స్ పెండింగ్ కేసులను పరిష్కరించే వరకు టీఎన్టీయూసీ ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని బాధితుల పక్షాన పోరాటం కొనసాగిస్తుంద ని నాయకులు స్పష్టం చేశారు. కొత్తగూడెం హెడ్ఆఫీస్ ఎదుట కొన సాగుతున్న రిలే నిరాహార దీక్షకు అండగా నిలిచి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీఎన్టీయూసీ నాయకులు టి. మణిరాం సింగ్, ఎస్‌సీఎల్‌యూ ప్రధాన కార్యదర్శి గద్దెల నారాయణ, ఉపాధ్యక్షులు ఓ. జీవరత్నం, జిల్లా నాయకులు ఆర్. గంగాధర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుల్లు మల్లయ్య, ఎస్.ఎస్. పాండే, ఏ. కుమార్, ఎం.డి. అజ్గర్ పాషా, కె. వెంకటేశం, పి. యాదగిరి, పుల్లూరి భూషణ్, మాసాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** ఈ నెల 15న నిర్వహించ నున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేదిక అలంకరణ, షామియానాలు, కుర్చీలు, సౌండ్ సిస్టం, స్టాళ్ల ఏర్పాటు స్థలం, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల కోసం మైదానాన్ని సిద్ధం చేయాలన్నారు. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకు ముందు పరేడ్ మైదానానికి చేరుకున్న కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు నదీమ్, సురేష్, సిద్దిక్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ టీకాలు.. క్యాన్సర్‌పై అవగాహన

**గిరిజన పాఠశాలల్లో వైద్య శిబిరం.. 38 మందికి పరీక్షలు**



**ఆసిఫాబాద్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో కేజీబీవీ, జెడ్పీఎస్ఎస్ వాంకిడి పాఠశాలల్లో 14 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఎనిమిది మంది బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాలు వేశారు. అనంతరం వెల్గి ఆశ్రమ పాఠశాలతో పాటు వాంకిడి కేజీబీవీ, ఎస్సీ, బీసీ, ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలలు, ఏహెచ్ఎస్ బంబరా, ఎస్ఎల్‌సీ చౌపన్‌గూడ పాఠశాలల్లో రెండో విడత దోమల మందు పిచికారీ చేశారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెల్గి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో 38 మందిని పరీక్షించారు. జ్వరంతో బాధపడుతు న్న ఏడుగురి నుంచి రక్త నమూనాలు సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపించారు. వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎం జన్మన్ వైద్యాధికారి శ్రీజ, ఆరో గ్య విస్తరణ అధికారి రవిదాస్, ఏఎన్ఎంలు పుష్ప, రాఘవి, స్టాఫ్ నర్స్ దివ్య, వెల్గి హెచ్ఎం జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా జాతీయ జెండా పండుగ జరగాలి

## భాజపా జిల్లా అధ్యక్షులు నంగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటా జాతీయ జెండాను ఆవిష్కరించి పండుగ వాతావరణంలో నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నంగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నూరు పట్టణంలో నిర్వహించిన తిరంగా ర్యాలీని నంగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ దేవాలయం నుంచి గాంధీ చౌక్, రాజీవ్ రోడ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నంగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. 60 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను జాతీయ జెండాకు దూరం చేసిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ జెండాను ప్రతి ఇంటికీ చేర్చి, ప్రతి భారతీయుడిలో జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి, ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తిరంగా యాత్రల్లో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు. దీంతో దేశంలో జాతీయ భావం మరింత బలపడుతోందన్నారు. యువత పెడదారి పట్టకుండా దేశభక్తి, జాతీయ భావాలతో ముందుకు సాగుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, జిల్లా కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏతం శివకృష్ణ, కౌన్సిలర్ గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య, భాజపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కాగిత వెంకటేష్, మాణికరావు శంకర్, భాజపా సీనియర్ నాయకులు డీవీ దీక్షితులు, పట్టణ నాయకులు ముత్యాల శ్రావణి, తుమ్మ చిరంజీవి, విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు నడిపెల్లి లక్ష్మణరావు, ఆర్ఎస్ఎస్ నాయకులు కొల్లూరు శంకర్, భాజపా నాయకులు తగరం మజురాజ్, ఆడెపు శ్రీనివాస్, ప్రసాద్, గణేష్ సింగ్, కోటపల్లి, చెన్నూరు మండల భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెంపొందుతుంది

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్

### మంచిర్యాల ఐటీఐలో ఘనంగా ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్






**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పారిశ్రామిక శిక్షణతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో గురువారం నిర్వహించిన ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ ధరణి మధుకర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఐటీఐ సిబ్బంది అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ టోర్నమెంట్లో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలకు చెందిన సుమారు 10 జట్లు పాల్గొన్నాయి. మంచిర్యాల ఏ, బీ జట్లతో పాటు శ్రీరాంపూర్, రామగుండం, పెద్దపల్లి, జన్నారం, ఆదిలాబాద్, శక్తి ఐటీఐ, అల్బర్ట్ ఐటీఐ, బెల్లంపల్లి తదితర జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పారిశ్రామిక శిక్షణతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. తాను కూడా గతంలో ఐటీఐ విద్యార్థినేనని గుర్తుచేశారు. మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలోని కాంపౌండ్ వాల్, తాగునీటి వాటర్ ప్లాంట్, వర్క్‌షాప్‌లు, బాలుర మరియు బాలికల టాయిలెట్ల మరమ్మతులకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి త్వరలో చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీజీవో సెక్రటరీ ఏ. సుధాకర్, టీఎన్జీవోస్ అధ్యక్షులు జి. శ్రీహరి, కార్యదర్శి శ్రావణ్ కుమార్, కోశాధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఐటీఐలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జన్నారం ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్, వరంగల్ ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు అవసరమన్నారు. ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటీఐలోని సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించామని, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. రోజంతా ఉత్కంఠభరితంగా సాగిన వాలీబాల్ మ్యాచ్‌లు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో జన్నారం ప్రభుత్వ ఐటీఐ జట్టు విజేతగా, ఆదిలాబాద్ ఐటీఐ జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేతలు, రన్నరప్ జట్లతో పాటు వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎం.డి. సాదిక్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఐటీఐ అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన మేయర్ దర్ని మధుకర్

### డ్రెయిన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ గురువారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. కూరగాయల మార్కెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ పూదరి తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షులు తోట సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ చింతపండు శంకర్‌తో పాటు కమిటీ సభ్యులతో కలిసి మార్కెట్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను మేయర్ దర్ని మధుకర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ సమస్య కారణంగా వ్యాపారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. డ్రెయిన్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. మార్కెట్‌లో మౌలిక వసతుల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మేయర్ తెలిపారు.

## సీనియారిటీ ఆధారంగా పోస్టింగుల ఎంపికకు పారదర్శకంగా వెబ్ కౌన్సెలింగ్



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో మెకానికల్ విభాగానికి చెందిన సూపర్వైజర్లు (డిప్లొమా హోల్డర్లు), ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ విధానంలో ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఫోర్‌మెన్ (ట్రైనీ)లకు సీనియారిటీ ఆధారంగా పోస్టింగులు కల్పించేందుకు గురువారం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏరియా స్థాయిలో లేదా ఇతర ఏరియాల్లో గుర్తించిన ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు (ఓసీపీ), ఇతర సర్ఫేస్ విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు సింగరేణి వ్యాప్తంగా కార్పొరేట్, శ్రీరాంపూర్ (ఎస్ఆర్పీ), ఆర్జీ--1 ఏరియాల్లో ఈ వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టారు. శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన వెబ్ కౌన్సెలింగ్‌కు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలకు చెందిన మొత్తం 15 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన పోస్టింగుల ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులు తమకు అనుకూలమైన పోస్టులను పూర్తిగా తమ వ్యక్తిగత నిర్ణయంతో ఆప్షన్ల రూపంలో ఎంచుకున్నారు. మొత్తం 15 మంది అభ్యర్థుల్లో 10 మంది శ్రీరాంపూర్ ఏరియాతో పాటు ఇతర ఏరియాల్లో తమకు అనుకూలమైన పోస్టులను ఎంపిక చేసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించారు. శ్రీరాంపూర్‌లో జరిగిన ఈ వెబ్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పీఓ మురళి, ఐఈడీ ఇంజనీర్ సంగీత, సీనియర్ అసిస్టెంట్ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికై దశలవారీగా పోరాటం




**జన్నారం,ఆగస్ట్13(ప్రజాజ్యోతి)** ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం యూ.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు దశలవారీ పోరాటంలో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చేరవేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన జీతభత్యాలు, జీపీఎఫ్,మెడికల్ బిల్లులు మరియు ఇతర అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్ ఉన్న ఐదు కరువు భత్యాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలగకుండా,అత్యంత మెరుగైన ఫిట్‌మెంట్‌తో కూడిన నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని,పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు మరియు మౌలిక వసతుల కల్పనకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారాన్ని పూర్తిగా తగ్గించి, కేవలం బోధనపై మాత్రమే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలి.ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీని వెంటనే చేపట్టాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల మరియు విద్యారంగానికి చెందిన పై సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, లేనియెడల రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ఆగస్టు 29న మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్,యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సత్పది నర్సయ్య,తుంగూరి గోపాల్,రాథోడ్ సురేష్, పాండు రంగ్ తదితరులు పాల్గొన్నారు

# తోటి హోంగార్డు కుటుంబానికి రూ.48 వేల సాయం



**మందమర్రి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి ) :** తోటి ఉద్యోగి అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబానికి హోంగార్డు సిబ్బంది అండగా నిలిచారు. రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన హోంగార్డ్ లక్ష్మణ్ కుటుంబానికి రూ.48 వేల ఆర్థిక సాయం అందించారు. లక్ష్మణ్ ఆకస్మిక మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో కుటుంబానికి తమ వంతు చేయూత అందించేందుకు మంచిర్యాల జిల్లాకు చెందిన హోంగార్డు సిబ్బంది ముందుకు వచ్చారు.సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన రూ.48 వేల మొత్తాన్ని లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో సహచరుడి కుటుంబానికి అండగా నిలవడం ద్వారా హోంగార్డులు తమ ఐక్యతను, మానవత్వాన్ని చాటుకున్నారు. ఉద్యోగ బంధాన్ని మించి కుటుంబ బంధంలా తోడుగా నిలిచిన సిబ్బంది తీరుపై అభినందనలు వ్యక్తమయ్యాయి.రామగుండం కమిషనరేట్ ఆర్ఐ పెద్దయ్య, ఏఆర్ఎస్ఐ రామ్‌సింగ్ నేతృత్వంలో సురేష్, శ్రావణ్, రాజన్న, సదానందం, తిరుపతి, లక్ష్మణ్, మహేష్‌తో పాటు జిల్లాకు చెందిన పలువురు హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల కష్టాలు విన్న వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే

## --ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం




**నేరడిగొండ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** మండలంలోని కుమారి జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానం సరిగ్గా లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎట్టకేలకు తొలగిపోయాయి. మైదానంలో గుంతలు, అసమానతల కారణంగా ఆటలు ఆడటానికి, సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉండటంతో ఇటీవల విద్యార్థులు బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.విద్యార్థుల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, పాఠశాల ఆవరణను సరిచేయాలని సంబంధిత నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో పాఠశాల గ్రౌండ్‌లో గ్రావెల్ వేయించి మైదానాన్ని సమతలంగా మార్చారు.సమస్య తెలిపిన కొద్దిరోజుల్లోనే మైదానాన్ని బాగు చేయించి తమ ఇబ్బందులను తొలగించినందుకు గాను పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవిస్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, రెడ్ల కమలాకర్ రెడ్డి, వి ఎన్ రాజేశ్వర్, ఆడేపు హనుమయ్య, పోట్టపతి శ్రీనివాస్, సుంకరి రాములు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.250 కోట్ల ప్రజాధనం వృథా..

# అమిత్ షా సమాధానం చెప్పాలి

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి ):** పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. విద్యార్థులపై లాఠీచార్జ్, గ్యాస్ ప్రయోగం కాల్పుల ఘటనలపై అమిత్ షా పార్లమెంట్‌కు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా ఇదే అంశంపై ప్రశ్నిస్తున్నప్పటికీ కేంద్ర హోంమంత్రి సభకు వచ్చి సమాధానం ఇవ్వడం లేదని వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పన్నులతో నడిచే పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో సుమారు రూ.250 కోట్ల ప్రజాధనం వృథా అవుతోందన్నారు. పార్లమెంట్ సమయాన్ని వృథా చేయకుండా అమిత్ షా వెంటనే సభకు వచ్చి విద్యార్థులపై జరిగిన ఘటనలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. “అమిత్ షా గారు పార్లమెంట్‌కు రావాలి.. ప్రజలకు, దేశానికి జవాబు చెప్పాలి. విద్యార్థులపై జరిగిన ఘటనలకు బాధ్యత వహించాలి” అని వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల తరపున పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని, బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

### మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ యూనిఫాంల పంపిణీ

### సర్పంచ్ దొనికెని లక్ష్మి




**ఖానాపూర్ ఆగస్టు 13( ప్రజా జ్యోతి)** విద్యార్థులు క్రమశిక్షణతో వెలిగే విద్యను అభ్యసించాలని సర్పంచ్ దొరికిన లక్ష్మీ అన్నారు ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫాంల పంపిణీ కార్యక్రమం జరిగింది ప్రభుత్వ ఆదేశాల మేరకు సరఫరా ఐన బట్టను కుట్టించి, గ్రామ సర్పంచ్ దొనికెని లక్ష్మీ, ఉపసర్పంచ్ దొనికెని వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ దొనికెని లక్ష్మీ ప్రసంగిస్తూ, విద్య అనేది ప్రతి బిడ్డకు అత్యంత విలువైన ఆస్తి అని, ప్రభుత్వం విద్యార్థుల చదువు కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తోందని అన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకోవాలని పాఠశాలకు ప్రతిరోజూ శుభ్రమైన యూనిఫాం ధరించి రావాలన్నారు. క్రమశిక్షణ శుభ్రత వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. గ్రామ పంచాయతీ తరపున పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యాల కోసం తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ఉపసర్పంచ్ దొనికెని వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించాలని చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ, సకాలంలో యూనిఫాంలను అందజేసిన ప్రభుత్వానికి మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పదో తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి






## డే కేర్ సెంటర్‌లో విశ్రాంత ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశం

**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9, 2026న నిర్వహించనున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సంఘం జిల్లా నాయకులు కోరారు. మంచిర్యాల పట్టణంలోని సన్‌షైన్ డే కేర్ సెంటర్‌లో గురువారం ఈ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పెన్షన్ పెంపు, మెడికల్ కార్డు పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచడం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులందరూ ఒకే చోట చేరి ఒక కుటుంబంలా కలిసి ఉండాలనే ఉద్దేశంతో మంచిర్యాల జిల్లాలో తొలిసారిగా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విశ్రాంత ఉద్యోగి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని, తమకు సంబంధించిన సమస్యలు, సూచనలు, ప్రతిపాదనలను సమ్మేళనంలో అందరి దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. సమ్మేళనంలో చర్చించిన సమస్యలపై సమగ్రంగా ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర బొగ్గు మంత్రికి, కోల్ ఇండియా యాజమాన్యానికి పంపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల ఐక్యతే తమ బలమని, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఎవరో వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని ఎదురుచూడకుండా, స్వయంగా ఇలాంటి సమావేశాలను ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఇతర ప్రాంతాలకు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాల నాయకులతో పాటు గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయానికి చెందిన రీజినల్ కమిషనర్లు కూడా హాజరుకానున్నారని, వారిని ఇప్పటికే సంప్రదించినట్లు నాయకులు తెలిపారు. ఈ ప్రాంతంలోని విశ్రాంత ఉద్యోగులు అన్ని విధాలా సహకరించి, తొలి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య, ఉపాధ్యక్షులు అలవోయిన గంగయ్య, సీనియర్ పాత మంచిర్యాల సంఘం నాయకులు పానుగంటి పోచన్న అల్లాడి కిషన్, సంఘ రాజయ్య, కే. దేవిదాస్, ఎన్. రాజయ్య, సీహెచ్. పాపారావు, మల్కా భూమయ్య, కోసరి సత్తయ్య, పి. శంకరయ్య, ఆర్. రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## క్షణికావేశంలో అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవద్దు

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## పల్లివి గ్రామంలో రైతు మోతే అశోక్ కుటుంబానికి పరామర్శ



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రై తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు కూడా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి లేదని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇటీ వల తలమడుగు మండలంలోని పల్లి గ్రామంలో రైతు మోతే అశోక్ ఆత్మహత్య చేసుకోవడంపై వి చారం వ్యక్తం చేశారు. క్షణికావేశంలో రైతు మోతే అశోక్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబానికి ఆయన మరణం తీరని లోటుగా మారిందని అన్నా రు. గురువారం గ్రామానికి వెళ్లి అశోక్ కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశా రు. ఈ సందర్భంగా వ్యవ సాయ మార్కెట్ కమిటీ చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుం బానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పటికే ప్రభు త్వం ద్వారా రైతుబంధు చె ల్లించడం జరిగిందని తెలిపారు. అయితే అశోక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని త్వరలో భీమ డబ్బులు కూడా వారికి అం దజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయం గ్రా మ సర్పంచ్ సంజీవ్‌తో మాట్లాడి బీమా మంజూరుకు కావలసిన అన్ని పత్రాలను సిద్ధం చేయాలని కోరడంతో పాటు రైతు మోతే అశోక్ కు టుంబానికి రావలసిన బీమా సొమ్ము వచ్చేందుకు వ్యవసాయ అధికారులు కూడా తమవంతు పూర్తి సహకారం అందించాలని వారిని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే కొంద రు రైతు ఆత్మహత్యలపై ప్ర భుత్వాన్ని బదనాం చేసే ప్ర యత్నం చేస్తున్నారని ఆ విధమైన విధానాలు సరైన వికాదని అన్నారు. రైతు ఆత్మహత్యలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, ఎవరైనా రైతులను త ప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసి నమ్మవద్దని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారా నికి తాను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రైతుల ప్రభుత్వం కొనసాగుతుంద ని రైతులను ఆదుకునేందు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు వీరి వెంట మా వలసర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖర్, డిసిసి జనరల్ సెక్రెటరీ కసులాల ప్రతాప్, మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఎక్స్ సర్పంచ్ విట్టల్, నాయకులులోక లింగారెడ్డి, శ్రీ నివాస్, రేండ్ల రాజన్న, తదితరులు ఉన్నారు.

## సుర్జాపూర్ గ్రామకాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్



**బాలాపూర్ ఆగష్టు 13 (ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరక ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ ఆధ్వర్యంలో సుర్జాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా తునికి రవీందర్, ఉపాధ్యక్షులుగా పిట్టల రంజిత్ గంధం రాజు యూత్ అధ్యక్షులుగా కాట ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శిగా ఎండి ముషారఫ్ , కోశాధికారిగా బిక్కి శ్రావణ్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా టేకులపల్లి రమేష్ బీసీ సెల్ అధ్యక్షులుగా బక్కశెట్టి శ్రీనివాస్ మైనారిటీ అధ్యక్షులుగా ఎస్.కె జావిద్ కార్యదర్శులు గురక రాజు కొమ్మురవి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్.కె దాదేమియా బొమ్మెన ప్రవీణ్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడమంచి లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి నిట్టరవి పిఎసిఎస్ డైరెక్టర్లు గాజుల గంగన్న బిక్కి చిన్న రాజన్న ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మామడ శ్రీనివాస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంగర్తి రాజన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గాదిగూడ పి ఎచ్ సి సమ స్యలను వెంటనే పరిష్కరించాలి

### టిఎజిఎస్ నాయకులు



**గాదిగూడ, ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )** గాదిగూడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి ఎచ్ సి)లో నెలకొన్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఎజిఎస్) నాయకులు డిమాండ్ చేశా రు. ఈ మేరకు మండల అ ధ్యక్షుడు కోట్నాక్ షక్కు ఆ ధ్వర్యంలో ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో డిఎంఅండ్ హె చ్ ఓ కా ర్యాలయంలో గురు వారం వినతిపత్రం సమర్పించారు. పిఎచ్ సి లో ఉ న్న మౌలిక సదుపాయాల స మస్యలు, సిబ్బంది కొరత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించి గిరిజన ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టి ఎ జి ఎస్ మండల నాయకుడు పెందోర్ గోవింద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కూచాడి శ్రీహరి రావు కు ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వానం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 13 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కేంద్రంలోనిరాంరావుబాగ్ లో నిర్వహించనున్న శ్రీ శివపరివార, నవగ్రహ, సూర్యభగవాన్, అభయాంజనేయ స్వామి విగ్రహ దివ్య ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ శ్రీ ఆంజనేయ అభివృద్ధి కమిటీ సభ్యులు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావును ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేయవలసినదిగా కోరారు. సెప్టెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు తెలిపారు.

## ఆదిలాబాద్ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జాయింట్ సెక్రెటరీలుగా సోనాల వాసులు



**సోనాల, ఆగస్టు 13 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలానికి చెందిన గోండ్ల భోజరాజు, జగ్నక్ మారుతి ఆదిలాబాద్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాయింట్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యతా వేదిక జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకట నలో తెలిపింది. వీరి సేవలు జిల్లా స్థాయిలో విస్తృత పరచడానికి సహాయ పడుతుందని నాయకులు ఆకాంక్షించారు. బాధ్య తగా స్వీకరించి నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన జాయింట్ సెక్రెటరీలు తెలిపారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్, ఆగస్టు 13:** ప్రజా జ్యోతి సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామానికి చెందిన తాళ్ల ఆయాంశిక అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన ఆర్థిక సహాయం నిమిత్తం రూ.65 వేల విలువైన ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆయాంశిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి ఎల్లన్న, ఉప సర్పంచ్ ప్రశాంత్,కరుణ సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



**జన్నారం,ఆగస్ట్13(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే నోట్ బుక్స్,బ్యాగ్స్,షూస్ ను గురువారం రోజున ప్రిన్సిపల్ విజిత్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోట్ బుక్స్, బ్యాగ్స్, షూస్ ను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో డబ్బులు పెట్టి చదవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ కళాశాలలో కూడా నాణ్యమైన విద్యతో పాటు తగిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బాపు రావు, సాయికుమార్, రవీందర్,నాగేశ్వరా రావు, మోహన్, శశికళ, దేవేందర్, స్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిప్పల్‌దరిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం





### హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ మండలం పరిధిలోని పిప్పల్‌దరి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్ర మం గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులతో గృహప్ర వేశాలు చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారు లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజల ఆత్మగౌర వానికి, సొంతింటి కలకు ప్రతీకలని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి లబ్ధి దారులకు అందించడం సం తోష కరమన్నారు. భవిష్యత్తులోనూ అర్హులైన లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించేలా చర్యలు తీసు కుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవీందర్, గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి, ఎంపీడీవో, తహసీల్దార్, గోవింద్, హౌసింగ్ శాఖ అధి కారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన గ్రామానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేరు

### కలెక్టర్ సేవలకు గుర్తింపుగా గ్రామస్తుల చారిత్రాత్మక నిర్ణయం



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ రూరల్ మండలం దహెగామ్ గ్రామం సమీ పంలో నూతనంగా ఏర్పడిన ఆవాస ప్రాంతానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేరు పెట్టాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, నూతన గ్రామాల అభి వృద్ధి పట్ల కలెక్టర్ చూపుతున్న ప్రత్యేక చొరవకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకు న్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మంలో కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. గ్రామానికి చే రుకున్న కలెక్టర్‌కు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన గ్రామ నామకరణ బోర్డును ఆయన ఆవిష్కరించారు. గ్రామానికి అవస రమైన మౌలిక వసతులపై స్థానికులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నా రు. తాగునీటి సౌకర్యం కోసం చేతి పంపును ప్రారంభించారు. అనంతరం దహెగామ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గ్రామస్తులు చూపిన ప్రేమా భిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అధికారికి ప్రజలు అందించే గౌరవాల్లో ఇదిఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. నూతన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామ ని భరోసా ఇచ్చారు. తాగు నీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు. ఈ నూతన గ్రామాన్ని అన్ని విధాలా ఆదర్శ గ్రామంగా తీ ర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సంబం ధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ రవీందర్, తహసీల్దార్ గోవింద్, పీడీ హౌసింగ్, మండల స్థాయి అధికారులు, నూతన గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ ను పరామర్శించి న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)**ఇటీవల మాజీ డిసిసిబి చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి తల్లి ముడుపు వెంకట మ్మ మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారి నివాసాని కి వెళ్లి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివా ళులు అర్పించారు. దామోదర్ రెడ్డితో పాటు ఆయన సోదరులను, కుటుంబ స భ్యులను పరామర్శించారు. గురువారం తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో గల వారి నివాసానికి చేరుకున్న శ్రీకాంత్ రెడ్డి ముడుపు వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఆమెఆత్మకు శాంతి చేకూ ర్చాలని ఆకాంక్షించా రు. అనంతరం ముడుపు దామోదర్ రెడ్డి తో పాటు ఆయన సోద రులు ముడుపు ప్రేమేం దర్ రెడ్డి, ముడుపు కేదారే శ్వర రెడ్డిలను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. ఆయన వెంట మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, డిసిసి జనరల్ సెక్రెటరీ, కసులాల ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, తలమడుగు మండల మాజీ జడ్పిటిసి బాబన్న,నాయకులు నల్ల రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రిమ్స్ లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 13,( ప్రజాజ్యోతి)** బోధనా విధానం, మౌలిక వసతులు, ఇతర ప్రమాణాల ఆధారంగా ఐఐఆర్ఎఫ్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో రిమ్స్ వైద్య కళాశాల జాతీయ స్థాయి లో 139వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యుల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి ర్యాంకింగ్స్‌కు సంబంధించిన వివరాల ను వెల్లడించారు. వైద్య కళాశా లలో విద్యార్థులకు అందు తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాల ఫలితంగానే ఈ గుర్తింపు లభించిం దని డైరెక్టర్ తెలిపారు. ఈ ఘనత సాధించిన రిమ్స్ పాలకవర్గా న్ని,అధ్యాపకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. భవిష్య త్తులో మరిన్ని మెరుగైన సేవలందించి ఇంకా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నరే ష్, శిరీష్, సందీప్, ఇతర వై ద్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

**60 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కు అందిం చిన ఖానాపూర్ ఎమ్మెల్యే**



**సిరికొండ, ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, పేదల సంక్షేమ మే లక్ష్యంగా పని చేస్తుంద ని, ఖానాపూర్ ఎమ్మెల్యే వె డ్మ బొజ్జు పటేల్ అన్నారు.సిరికొండ మండలం రిమ్మ గ్రామానికి చెందిన మార్సుకోల యాదవ్ రావ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందారు, ఈ విషయం తెలుసు కున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ యాదవ్ రావ్ కి అండగా ఉంటానని మాటిచ్చారు. ఈ మాట ప్రకారం సీఎం సహాయనిధి నుండి 60 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును గురు వారం ఉదయం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితుడికి ఎమ్మెల్యే అందించారు. నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వ నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో రిమ్మ మాజీ సర్పంచ్ పెందోర్ అనిల్, మెస్రం హనుమంతు, నగేష్ ఉన్నారు.

## కుప్టి ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**--కుక్కను ఢీకొని అదుపుతప్పిన బైక్..**
**--ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు**



**నేరడిగొండ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి సమీపంలోని కుప్టి ఘాట్ వద్ద జాతీయ రహదారి ( ఎన్ హెచ్ -44)పై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నాగమల్ల్య గ్రామానికి చెందిన చందు, సాయి, నవీన్ అనే ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.

**సంఘటన వివరాలు:**

**పయనం:** బాధితులు ముగ్గురూ ద్విచక్రవాహనంపై ఇచ్చోడ నుంచి నేరడిగొండ వైపు వస్తున్నారు.

**ప్రమాద కారణం:** కుప్టి ఘాట్ సమీపంలోకి రాగానే హఠాత్తుగా ఓ కుక్క రోడ్డుకు అడ్డంగా వచ్చింది. బైక్ కుక్కను ఢీకొనడంతో తీవ్ర వేగంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురు యువకులు రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.

**రిమ్స్‌కు తరలింపు:** ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ముగ్గురు యువకులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి: స్థానికులు**

కుప్టి ఘాట్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని, కావున ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## కోసాయి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యకు దూరమైన విద్యార్థులు



**తలమడుగు, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి )** తలమడుగు మండలం కోసాయి గ్రామ పాఠశాలలో దాదాపు రెండు వారాలుగా ఉపాధ్యాయుడు లేక గిరిజన విద్యార్థులు చదువుకు దూరమవుతు న్నారు. ప్రస్తుతం సర్పంచ్ భర్త రవి గ్రామ యువకులు విద్యార్థుల కు పాఠాలు చెబుతున్నారు. రవి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్నా వేల ఇలాంటి పరిస్థితి ఉండటం బాధాకరమని,ఈ విషయాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధు లు స్పందించి కోసాయి పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయుడిని నియమించి గిరిజన విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడాలని అన్నారు.

## శ్రావణ మాసం శురూ...

**సిరిచెల్మ మల్లికార్జున ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు**





**ఇచ్చోడ రూరల్ ,ఆగస్టు 13, (ప్రజా జ్యోతి )** శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని ప్రసిద్ధిగాంచిన సిరిచెల్మ మల్లికార్జున ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకాంక్షించారు. శ్రావణ మా సంసందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధి తఅధికారులను, ఆలయ నిర్వాహకులను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్య కర్తలు, ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# చేతనైతే అభివృద్ధికి సహకరించు లేకుంటే ఇంట్లో మౌనంగా ఇంట్లో కూర్చో

ఆదిలాబాద్ సీసీఐ విష యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే ఊరుకునేది లేదు

ఆదిలాబాద్ లోఅభివృద్ధి పనులు వేగంగా అమలవుతున్నాయి

రేణుకా సిమెంట్ ఫ్యాక్టరీ యజ మానులతో జోగు రామన్న కుమ్మక్కు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి

బిఆర్ ఎస్ నేత,మాజీ మం త్రి జోగు రామన్న పై ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీనే తల తీవ్ర ఆగ్రహం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )** చేత నయితే అభివృద్ధికి సహకరించు, లేకుంటే ఇంట్లో మౌనంగా కూర్చో కానీ ఆదిలాబాద్ సిసిఐ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పార్టీని భద్నాం చేస్తే ఊరుకునేదే లేదని కాంగ్రెస్ పార్టీ నాయ కులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో అభివృద్ధి పనులు వేగవంతం గా అమలవుతున్నాయని దీనిని చూసి బిఆర్ ఎస్ నేత జోగు రామన్న ఓర్వ లేకపోతున్నాడని తీవ్రంగా విమర్శించారు. రేణుక సి మెంట్ తో జోగు రామన్నకు లోపాయి కారి ఒప్పందం ఉందని, ఆకంపెనీతోకు మ్ముక్కయ్యారని ఆరోపించారు. గురువారం అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం (ప్రెస్ మీట్) నిర్వ హించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలురి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బి ఆ ర్ ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జోగు రామన్న వ్యా ఖ్యలను తీవ్రంగా ఖండించారు. బుదవారం జరిగిన సిసి ఐ సాధన కమిటీ సమావే శంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కాశిం ఆది లాబాద్ జిల్లా ప్రజలకు స్ప ష్టమైన సందేశాన్ని ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ఉద్యమమే మూతపడిన పరిశ్రమలను తెరిపించాలనే ప్రధాన ఆకాంక్షతో ప్రారంభమైందని గుర్తుచేశారని అన్నారు. ఆదిలాబాద్ సిసిఐ పరిశ్రమ ఏర్పాటుపై స్పష్టత నిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జోగు రా మన్న రెండు సార్లు ఎమ్మె ల్యేగా, ఒకసారి మంత్రిగా కొ నసాగినప్పుడు ఈ సిసిఐ పరిశ్రమ కానీ, ఇండస్ట్రియల్ కారిడార్ కానీ ఆయనకు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఈ రోజు రేవం త్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శి స్తూ సిసిఐ పరిశ్రమకు రూ. 250 కోట్లు కేటాయించాలని మాట్లాడటం హాస్యాస్ప దంగా ఉందన్నారు. సిసిఐ పరిశ్రమ ఏర్పాటుకు ఒక ని ర్దిష్టమైన ప్రక్రియ ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి జీవో అమలు చేస్తే, మా రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ. 250 కోట్లను తప్పకుండా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కేవలం రా ష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడం కోసం ఆయన సీసీఐ సాధన సమితి పెట్టినట్టుందని అన్నారు. సీసీఐ కోసం కేంద్రంపై పోరాటం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించ డం మానేసి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అడిగితే సీసీఐ సాధన కమిటీ తో కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తుందని ఆయన అన్నారు.జోగు రామన్న ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రైవేట్ సంస్థ అయిన రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసం యాపల్‌గూడ, రామ్‌పూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల అమాయక రైతులను మభ్యపెట్టి, ఎకరాకు కేవలం రూ. 5 నుండి 7 లక్షలకే వందలాది ఎకరాల భూములను ఆకంపెనీకి అప్పగించా రని ఆరోపించారు. ఇంతవరకు ఆకంపెనీ అక్కడ ఎటు వంటి



పనులను ప్రారంభించకపోయినా, దానిపై జోగు రామన్న ఒక్క రోజు కూడా మాట్లాడకపోవడం వెనుక ఆ కంపెనీతో ఆయన లాలూచీ పడ్డారేమోననే బలమైన అనుమానం కలుగు తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, అదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. జోగు రా మన్నకు చేతనైతే అభివృద్ధికి సహకరించాలని, లేదంటే ఇంట్లో కూర్చోవాలి తప్ప, ఊరికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పార్టీని బద్నాం చేసే ప్రయ త్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావే శంలో జిల్లా అధికార ప్రతినిధి బాలురి గోవర్ధన్ రెడ్డి తో పాటు, టౌన్ ప్రెసిడెంట్ కిజార్ పాషా, జిల్లా మీడియా కోఆర్డి నేటర్ మేకల జితేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, తిరుమని మ హేందర్, టాపిక్, ఆసిఫ్, జో గు సంతోష్, కయ్యుమ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీఐ పునఃప్రారంభం కోసం చేసిన ఉద్యమాల ఫలితంగానే ఆదిలాబాద్ కు అమిత్ షా

సిసి ఐ సాదన కమిటీ కన్వి నర్ దర్శనాల మల్లేష్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం గతం లో 2014 నుండి 2016, మళ్లీ గత మూడు రోజుల నుండి నేటి వరకు జోగు రామన్న మంత్రిగా కొనసాగి న సమయంలో ఆయన చే సిన కృషి, సీసీఐ సాధన క మిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే కేం ద్ర హోంమంత్రి అమిత్ షా ఆదిలాబాద్‌కు వచ్చారని సీ సీఐ సాధన కమిటీ కన్వీన ర్ దర్శనాల మల్లేష్ అన్నారు. ఇది నిజం కాదా? అని ఆయన మీడియా ముఖం గా ప్రశ్నించారు.గురువారం సీసీఐ సాధన కమిటీ ఆధ్వ ర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో దర్శనాల మల్లేష్ మాట్లాడారు. 2014 నుంచి సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభం కోసం మాజీ మంత్రి జోగు రామన్న, సాధన సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్య మాలు నిర్వహించారని తెలిపారు. ప్రొఫెసర్ కాసిం మా ట్లాడిన వీడియోలను బీజే పీ, కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసే ముందు తమ పార్టీ విజ్ఞతపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. సీ సీఐ పరిశ్రమ పునః ప్రారంభంపై స్థానిక కాంగ్రెస్ నాయకుడు బా లూరి గోవర్ధన్ రెడ్డి స్పష్టత లేకుండా మాట్లాడుతున్నారని విమర్శిం చారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సీసీఐ పరిశ్రమ పై కేంద్రాన్ని ప్రశ్నించాల్సిందిపోయి, లోపాయకారి ఒప్పందాలపై మీడియా ముందు మాట్లాడటం హాస్యాస్ప దంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్లు ఇవ్వడం లేదని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సింది పోయి సీసీఐ పునః ప్రారంభానికి




కృషి చేయ కుండా కాంగ్రెస్, బీజేపీ నా యకులు పరస్పర విమర్శ లకు దిగడం వెనుక ఆంత ర్యం ఏమిటని ప్రశ్నించారు.సీసీఐ సాధన కమిటీ ఆధ్వ ర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను అభాసు పాలు చేసేలా జిల్లా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్ర యత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. సాధన కమి టీ ఆధ్వర్యంలో నిర్వహించి న యువజన పోరగర్జన కార్యక్రమం విజయవంతం కావడం గిట్టని కొందరు కాంగ్రెస్, బీజేపీ నాయకులు సీసీ ఐ సాధన సమితిని తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నా రని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను వెం టనే విరమించు కోవాలని మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దర్శనాల మల్లేష్ - కన్వీనర్ విజ్జగిరి నారాయణ - కో - కన్వీనర్ కో కన్వీనర్స్ కొండ రమేష్, లోకారి పోశెట్టి,వెంకట నారాయణ,అరుణ్ కుమార్ జగన్ సింగ్ సభ్యులు బండి దత్తాత్రి, దాసరి రమేష్, తది తరులు పాల్గొన్నారు.

# పిప్రిలో గోదాం నిర్మాణానికి ప్రతిపాదన

**బజార్ హత్నూర్, ఆగష్టు 13, (ప్రజా జ్యోతి )**తెలంగాణా రాష్ట్ర ఉపము ఖ్య మంత్రి బట్టి విక్ర మార్క దత్తత గ్రామం,ఎన్నికలముందు సిఎల్పి నేత హోదాలో తన పాదయాత్ర ప్రారంభిం చిన ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ బోథ్ పరిధిలో నూతనంగా ఏర్పాటైన సబ్ మార్కెట్ యార్డ్‌పిప్రి గ్రామంలో గోదాం నిర్మాణానికి కార్యరూపం ఇచ్చేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్య వసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరా వుకి 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపేందుకు స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, పిప్రి సర్పంచ్ లింగారెడ్డి, నాయకులు పన్నాల శమేందర్‌రెడ్డి, కౌసర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు. గోదాం నిర్మాణం పూర్తయితే పిప్రి,



చుట్టుపక్కల గ్రామాల రైతులకు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం లభిస్తుంది. రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, మద్దతు ధర వద్ద వెంటనే అమ్ముకునే సౌకర్యం కలుగు తుందని నాయకులు తెలిపారు.ఈ ప్రతిపాదనకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తారని చైర్మన్ సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు,పోషకాహార అవగాహన కార్యక్రమం

**సోనాల, ఆగస్టు 13 ( ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజున గర్భిణి స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు మరియు పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నవీన్ రెడ్డి మాట్లాడూ, గర్భిణులు ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన వైద్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులకు రక్తపోటు హిమోగ్లోబిన్ బరువు, గ్లూకోజ్ పరీక్షలతో పాటు మరియు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత (ఎనీమియా) నివారణకు ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ''తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ పూర్తి ఆరోగ్యంతో జన్మిస్తుందని. గర్భిణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి ప్రభుత్వ సేవలన్నింటినీ వినియోగించుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ యశోద. హెల్త్ సూపర్‌వైజర్ సంధ్యా దేవి, ఏఎన్ఎమ్‌లు చంద్రకళ, మనోజ, కవిత, శోభ, సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, ఆశా కార్యకర్తలు, మరియు గర్భిణులు పాల్గొన్నారు.

---

# స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాసామగ్రి పంపిణీ

**దిలావర్ పూర్ , ఆగస్టు 13,( ప్రజాజ్యోతి ).** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, కాలేజ్ బ్యాగులు, షూస్, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ చేతుల మీదుగా



విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రథమ మహిళ సర్పంచ్ పాల్దే అక్షర మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి, తాము చదువుతున్న కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాలకు ఏరకమైన అవసరం వచ్చినా తాము ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ మాట్లాడుతూ, జూనియర్ కళాశాలల్లో అన్ని సబ్జెక్టులను బోధించేందుకు అధ్యాపకులను ఏర్పాటు చేయడంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యాసామగ్రిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ప్రతిరోజూ కళాశాలకు హాజరై, వార్షిక పరీక్షలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచేందుకు సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్, కళాశాల ప్రిన్సిపాల్ పి. సుదర్శన్, గ్రామ సర్పంచ్ పాల్దే అక్షర అనిల్, ఉప సర్పంచ్ సుఖేష్, వార్డు మెంబర్లు అమ్మ ఆదర్శ కళాశాల వైస్ చైర్మన్ కవిత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**లక్ష్మణ చాంద,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** సూర్య తేజ ఏజెన్సీ ఆధ్వర్యంలో లక్ష్మణ చాంద మండలంలోని రాచాపూర్ బాలుర మహాత్మా జ్యోతి బాపూరావు పూలే పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టు (1) జనరల్ కేటగిరీ కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి నేటి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హత కలిగిన అవసర మైన పత్రాలు10వ తరగతి మెమో, ఎంప్లాయిమెంట్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు ఇవ్వాలి. దరఖాస్తు తేదీలు ఆగస్టు 14, 15, 16సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును. దరఖాస్తు స్థలం: ఇంటి నం. 7-1-47, పంజేశ్ గల్లీ, అనిల్, నిర్మల్. మరిన్ని వివరాలకు 7075750751 నంబర్‌లో సంప్రదించ గలరు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కూచాడి శ్రీహరిరావు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మాజీ సర్పంచ్ అట్ల రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు గురువారం రోజున మాజీ సర్పంచ్ అట్ల రామ్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రు నరేశ్‌రెడ్డి,వడ్యాల్ ఉపసర్పంచ్ రవీందర్, లక్ష్మణ చాంద మైనార్టీ అధ్యక్షులు అస్గర్, గురాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి 10 లక్షల ఎల్ వో సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**కడెం మండలం ఉడుంపూర్ గ్రామానికి చెందిన మెంగని సువర్ణ హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నరు.ఉడుంపూర్ సర్పంచ్ శేఖర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు.10 లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కు సీఎం సహాయనిది నుండి అందించారు.నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు.

## లక్ష్మణ చాంద మండల కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 13(ప్రజా జ్యోతి)** మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు ప్రక్రియను గురువారం రోజున పూర్తి చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సూది రాజన్న ఆధ్వర్యంలో,పార్టీ అధ్యక్షుడు కొండ్ర నరేష్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీ సభ్యుల నియామక జాబితాను కాంగ్రెస్ అధిష్టానానికి పంపించారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. నూతన కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్ జి. గంగాధర్ గౌడ్, బుర్రి మహేష్, జనరల్ సెక్రటరీలుగా బాపట్ల అశన్న, ఎలేశ్వరం నర్సయ్య, బన్నెబోయిన పోశెట్టి, నల్ల రాజశేఖర్‌రెడ్డి నియమితుల య్యారు. సెక్రటరీలుగా పుట్టి హరీష్, మేకల వంశీ, గుగులావత్ సంతోష్, లక్కల ఎర్రవోయిన శ్రీకాంత్, షేక్ ఖలీం, సిర్ర లింగన్న, బెల్గాం నరేష్‌ను ఎంపిక చేశారు.ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కుంటాల శ్రీనివాస్, మలావత్ వెంకట్‌రావు, సబ్బని నర్సయ్య, ద్యాగరి లక్ష్మి, నీలి భీమలక్ష్మి, తాండ్ర రాజేశ్వర్, బొజ్జ అశోక్, కొక్కుల అశోక్ నియమితులయ్యారు. నూతన కార్యవర్గం పార్టీనీ బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ అబ్బడి ప్రతా పరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు అజ్గర్, గుర్రాల లింగారెడ్డి, వద్యాల్ ఉపసర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ నూతన కమిటీ ఏర్పాటుతో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాదరక్షలు పంపిణీ



**కేరమరి ఆగష్టు 13 ప్రజా జ్యోతి** కేరమరి మండలం లోని సాంగ్వి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాదరక్షలను గురువారం సర్పంచ్ కె. విమలబాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాదరక్షలు అందజేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ బాపూరావు, గ్రామ పెద్దలు మొహర్లే కన్ను తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల తక్షణ గుర్తింపునకు డిమాండ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 13, ( ప్రజాజ్యోతి )**కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంట రుణాలు, పంట నష్టపరిహారం, రైతు బీమా తదితర ప్రయోజనాలు అందించాలని కౌలు రైతులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కౌలు రైతుల గర్జన సభలో పెద్ద ఎత్తున పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ కౌలు రైతుల గుర్తింపు సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో గురువారం జిల్లా కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. సారంగాపూర్, దిలావర్‌పూర్, సోన్, నిర్మల్ మండలాలకు చెందిన కౌలు రైతులు, సాధన కమిటీ రాష్ట్ర, జిల్లా నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి కమిటీ సభ్యుడు సంగేపు బోర్రన్న అధ్యక్షత వహించారు. 2011లో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం కౌలు సాగుదారులకు ప్రతి సంవత్సరం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతులు కోరారు. గుర్తింపు పొందిన కౌలు రైతులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, సెప్టెంబర్‌లోపు గుర్తింపు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గతంలో గుర్తింపు కార్డుల ద్వారా పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందినట్లు కౌలు రైతులు తెలిపారు.రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కన్నెగంటి రవి, విలాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 36 శాతానికి పైగా ఉన్న కౌలు రైతులు వ్యవసాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపు, ప్రయోజనాలు అందడం లేదన్నారు. గుర్తింపు లేకపోవడంతో సబ్సిడీ ఎరువులు, పంట రుణాలు, పంట నష్టపరిహారం, రైతు బీమా తదితర ప్రయోజనాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.కౌలు రైతుల పరిస్థితిపై సాధన కమిటీ నిర్వహించిన రాష్ట్రవ్యాప్త సర్వేలో 22 జిల్లాలు, 47 మండలాలు, 58 గ్రామాల్లో 1,816 మంది కౌలు రైతులను ప్రత్యక్షంగా కలిసి వివరాలు సేకరించినట్లు నాయకులు తెలిపారు. సర్వే నివేదికను రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజా సంఘాలు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులకు అందజేసినట్లు వివరించారు.

**డిఆర్ఒ కు వినతిపత్రం**

సమావేశం అనంతరం కౌలు రైతులు, సాధన కమిటీ నాయకులు నిర్మల్ డిఆర్ఒ రాథోడ్ రమేష్‌ను కలిసి కౌలు రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సాధన కమిటీ రూపొందించిన సర్వే నివేదికను కూడా అందజేశారు. కౌలు రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి గుర్తింపునకు తక్షణ చర్యలు అవసరమని డిఆర్ఒ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి కౌలు రైతుల గుర్తింపు అవసరాన్ని వివరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.సమావేశంలో కౌలు రైతులు పున్న సాయేందర్, పి. ప్రశాంత్, శివాకర్, మనోజ్ కుమార్ మాట్లాడారు. నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తెలంగాణ జన సమితి నాయకులు వాజిద్ అహ్మద్ ఖాన్, సిపిఐ జిల్లా నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, కిసాన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అట్ల పోతారెడ్డి, ప్రవాసి మిత్ర కార్మిక సంఘం నాయకులు స్వదేశ్ పరికపండ్ల, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాధన కమిటీ నాయకులు రమాకాంత్, రాకేష్, షారూక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఐటీఐలో ఘనంగా జాబ్ మేళా

**యువత ప్రైవేట్ రంగంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**







**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 13, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా ప్రైవేట్ రంగంలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవి తంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా యువతకు సూచించారు.గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ బహుళజాతి సంస్థలు, స్థానిక పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు క లిగిన యువతకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐటీ ఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ప్రారంభ వేతనం తక్కువగా ఉన్నప్పటికీ, కష్టపడి పనిచేసే వారికి అనుభవంతో పాటు పదోన్నతులు, అధిక వే తనాలు సాధించే అవకాశాలు విస్తృతంగా ఉంటాయని అన్నారు. ఉద్యోగాన్ని ఒక అవకాశంగా స్వీకరించి నిరంతరం కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవి ష్యత్తులో మంచి స్థాయికి చే రుకోవచ్చని యువతకు సూచించారు. జాబ్ మేళాలో వివిధ కంపెనీలు వేర్వేరు విభాగాల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు సాధించిన యువతను ఆయన అభినందిస్తూ, తమ బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించి సంస్థలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధి కా రిణి మిల్కా, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు, అధికారులు, యువతీ యువకులు పాల్గొ న్నారు.

## కెరమెరిలో కాంగ్రెస్ నూతన కార్యాలయం ప్రారంభం

**పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**



**కెరమెరి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యాంనాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ సుజాయిత్ ఖాన్‌ను ఆత్రం సుగుణక్క, అజ్మీరా శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ శాలువాతో సన్మానించారు. ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. అజ్మీరా శ్యాంనాయక్ మాట్లాడుతూ కెరమెరి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కోవా ఇందిరా, మారుతి పటేల్, సాజిద్ దేశముఖ్, రాథోడ్ శంకర్ నాయక్, వాగ్మారే శ్రీకాంత్, మొహర్లే పోశెట్టి, మొహర్లే రమేష్, రాథోడ్ జలపత్, వడైయి శ్రీకాంత్, డా. ముండే మహదేవ్, షేక్ రహూఫ్, షేక్ మహమ్మద్, సొంకంబ్లె మిలింద్ కుమార్, రాథోడ్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట్ అంతరాష్ట్ర వంతెన నుండి నావేగావ్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు నూతన బైపాస్ రోడ్డు నిర్మిస్తాం

**తద్వారా సిర్పూర్ టౌన్ లోకి భారీ వాహనాలు వెళ్లకుండానే సిర్పూర్ బస్టాండ్ కి చేరుకోవచ్చు**

**సిర్పూర్ (టి) సామాజిక ఆసుపత్రిలో 4 మెడికల్ ఆఫీసర్లతోపాటు కొత్తగా ఎముకల వైద్యులు విధులు చేరారు:**

**ప్రజలందరూ మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళవద్దు:**

**మండల సర్వసభ్య సమావేశానికి సంతకం చేసి హాజరుకాని అధికారులపై షోకజ్ నోటీస్ ఇవ్వాలి తాహసిల్దార్ కు ఆదేశాలు:**

**సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు:**








**ఆగస్టు13, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు సిర్పూర్ (టి) మండల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండల సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ... మండల సర్వసభ్య సమావేశానికి సంతకం చేసి హాజరుకాని వివిధ శాఖల అధికారులపై షోకాజ్ నోటీసులు అందజేయాలని సిర్పూర్(టి)

**తాహసిల్దార్ రహీముద్దీన్ ను ఆదేశించారు. అనంతరం మండల అభివృద్ధి పై మాట్లాడుతూ...**

వెంకట్రావుపేట అంతరాష్ట్ర వంతెన నుండి నవేగాం ఆర్ అండ్ బి రోడ్డు వరకు నూతన బైపాస్ రోడ్డు నిర్మిస్తామని, తద్వారా సిర్పూర్ టౌన్ లోకి భారీ వాహనాలు వెళ్లకుండానే సిర్పూర్ బస్టాండ్ కు చేరుకోవచ్చని అన్నారు. ఇదివరకే సగం రోడ్డు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద మంజూరు అయిందని, మిగతా సగం రోడ్డు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. సిర్పూర్ (టి) సామాజిక ఆసుపత్రిలో 4 మెడికల్ ఆఫీసర్లతో పాటు కొత్తగా ఎముకల వైద్యులు విధుల్లోకి చేరారని, మెరుగైన వైద్య సేవలను ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రైవేట్ ఆస్పత్రిలకు వెళ్ళవద్దని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల ను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వివిధ శాఖల వారీ సమీక్ష నిర్వహించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో తాహసిల్దార్ రహీముద్దీన్,ఎంపీఓ బోడ వినోద్, స్పెషల్ ఆఫీసర్ ధర్మేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

**అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకుంటున్న సైబర్ మోసగాళ్లు**

**మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**




**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** వ్యక్తిగత సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. సైబర్ నేరగాళ్లు అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కాతిరంగా సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఉద్యోగ సంబంధిత సమాచారం, వ్యక్తిగత ఫొటోలు వంటి కీలక సమాచారం ఉంటుందని తెలిపారు. ఈ సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళితే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీసుల పేరుతో అరెస్ట్ చేస్తామని బెదిరించడం, పిల్లలు నేరంలో చిక్కుకున్నారని చెప్పి భయపెట్టడం వంటి పద్ధతులతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అలాగే లాటరీలు, భారీ లాభాల పేరుతో ఆశ చూపిస్తూ ప్రజలను బుట్టలో వేసుకుంటున్నారని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దని డీసీపీ సూచించారు. రూ.1,000 పెట్టుబడితో నెలలో రూ.3,000 లాభం వంటి అసాధారణ ఆఫర్లను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. 1930కు ఫోన్ చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించాలని డీసీపీ కోరారు. కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా.




**మందమర్రి, ఆగష్టు 13( ప్రజాజ్యోతి ):** ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను మందమర్రి ఏరియా కేకే--5 గనిలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి జనక్ ప్రసాద్ ఆయురారోగ్యాలతో కలకాలం కార్మికులకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఐఎన్టీయూసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను తన సమస్యలుగా భావించి జనక్ ప్రసాద్ నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమం లో కొనసాగుతూ సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. తాడిచెర్ల--2, మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్, నైని బ్లాక్ వంటి గనుల సాధనతో పాటు డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి పెంపు ద్వారా సుమారు 2 వేల ఉద్యోగాలు కల్పించడంలో జనక్ ప్రసాద్ కృషి ఉందన్నారు. కార్మిక కుటుంబాలకు ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా వంటి ప్రయోజనాలు అందేలా కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గని పిట్ సెక్రెటరీ భీమారపు సదయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ హనుమాన్ల రాజేంద్రప్రసాద్‌తో పాటు ఐఎన్టీయూసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఫిల్టర్‌బెడ్ చుట్టూ మట్టి తవ్వకాలు.. సింగరేణి, రెవెన్యూ అధికారులు స్పందించేనా?



**ఆసిఫాబాద్ ఆగష్టు 13 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బేనమండలం లోని గోలేటి ఫిల్టర్ బెడ్ పరిసర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా ఆందోళనకు కారణమవుతున్నాయి. నిబంధనలను పట్టించుకోకుండా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్రాంతంలోని చెరువుల వద్ద మట్టి తవ్వకాలపై విమర్శలు వెల్లువెత్తుతుండగా, తాజాగా ఫిల్టర్‌బెడ్ పరిసరాల్లోనూ మట్టి తవ్వకాలు చేపడుతున్నారని చెబుతున్నారు. ఫిల్టర్‌బెడ్‌కు సమీపంలో పెద్దఎత్తున మట్టి తొలగిస్తే భవిష్యత్తులో ఫిల్టర్‌బెడ్ భద్రతకు, నీటి సరఫరా వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరుతున్నారు. మట్టి తవ్వకాల వెనుక ఎవరున్నారనే దానిపై విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి, రెవెన్యూ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫిల్టర్‌బెడ్ పరిసరాలను కాపాడేందుకు చర్యలు చేపడతారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# పీహెచ్‌సీల్లో ఆధునిక పరికరాలతో పరీక్షలు

**మారుమూల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందించిన ఆరోగ్య పరీక్ష పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మారుమూల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎన్ఐసీ సమావేశ మందిరంలో గురువారం స్క్రీనింగ్ పరికరాల వినియోగంపై ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ కె.హరిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగేంద్రతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, ఓమ్ని ఆక్టివ్ కేర్ ఫౌండేషన్ సహకారంతో హెల్త్ ప్రాజెక్ట్ కాంట్రిబ్యూషన్‌లో భాగంగా ఆరోగ్య స్క్రీనింగ్ పరికరాలు, మల్టీ పారామెట్రిక్ డయాగ్నొస్టిక్ పరికరాలను అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఈ పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలను ఈ పరికరాల ద్వారా నిర్వహించి వ్యాధులను ముందుగానే గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరికరాల వినియోగం, నిర్వహణపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమంలో ఆకాంక్షిత బ్లాక్ సమన్వయకర్త డాక్టర్ బాలరాజు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గత ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమానికి అంకితమై పనిచేస్తున్నారు

**డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు**

**శ్రీరాంపూర్‌లో ఐఎన్‌టీయూసీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గత ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమానికి అంకితమై పనిచేస్తున్నారని ఐఎన్‌టీయూసీ నాయకులు కొనియాడారు. ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను శ్రీరాంపూర్ ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహంలో శ్రీరాంపూర్ శాఖ ఉపాధ్యక్షుడు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గత ఐదు దశాబ్దాలుగా కార్మిక ఉద్యమానికి అంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు. 1978లో సింగరేణి సంస్థలో క్లర్క్‌గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి, 1988లో సాజకు యూనియన్‌ను స్థాపించి, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో హక్కులను సాధించారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ నాయకుడిగా సింగరేణి యాజమాన్యంతో అనేక చర్చలు, సమావేశాలు నిర్వహించి కార్మికులకు ప్రయోజనం చేకూర్చే ఒప్పందాలను సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులుగా ఎడ్లబండ్లపై పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయించిన చారిత్రాత్మక ఒప్పందంలో ఆయన కీలక భాగస్వామిగా నిలిచారని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణలోనూ డాక్టర్ జనక్ ప్రసాద్ కీలక పాత్ర పోషించారని నాయకులు తెలిపారు. సింగరేణి సంస్థ బీఐఎఫ్ఆర్‌కు గురైన క్లిష్ట పరిస్థితుల్లో అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, స్వర్గీయ ఎన్టీ రామారావు తదితర ప్రముఖ నాయకులను కలిసి సింగరేణి పరిస్థితులను వివరించి, సంస్థకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన నాయకుడిగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. 1995లో వేతన బోర్డు తీవ్ర జాప్యానికి నిరసనగా సింగరేణి కార్మికులతో సమ్మె నిర్వహించి, కార్మికుల హక్కుల కోసం జైలుకెళ్లిన పోరాటయోధుడిగా ఆయన కార్మికుల్లో విశ్వాసాన్ని సంపాదించుకున్నారని నాయకులు అని అన్నారు . 1983 నుంచి 1991 వరకు స్వర్గీయ రాజీవ్ గాంధీతో, 1980 నుంచి స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డితో సన్నిహిత రాజకీయ, సామాజిక ప్రయాణాన్ని కొనసాగించారని తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ఐఎన్‌టీయూసీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, గత శాసనసభ ఎన్నికల్లో కోల్‌బెల్ట్ ప్రాంతంలోని 12 శాసనసభ స్థానాలు, 4 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. కార్మిక సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, వేతన బోర్డు సభ్యుడిగా దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల్లో విశ్వసనీయమైన గుర్తింపును సంపాదించుకున్నారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం తదితర 73 అంశాలపై కీలక నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తూ కార్మికుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో నిండు జీవితం ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి కార్మికులకు మరింత సేవ చేయాలని కోరుతూ హృదయపూర్వక హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్. భీమ్ రావు, గరిగస్వామి, పి. తిరుపతి రాజు, జీవన్ జోయల్, పేరం రమేష్, ఏ. రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ల్యాగల శ్రీనివాస్, పి. మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్ రావు, బ్రాంచ్ నాయకులు, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, నాయకులు, ఐఎన్‌టీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల విమర్శలు అర్థరహితం

## బీఆర్ఎస్ నేతలు



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుపై బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహిత మని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల పట్టణ మాజీ అధ్యక్షులు గాదె సత్యం మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుపై బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అవగాహన, పసలేని విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీతో పాటు రాష్ట్ర నాయకులు విజిత్‌కుమార్‌పై చేస్తున్న అసత్య ఆరోపణలను కొట్టిపారేశారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి విషయంలో బీజేపీ నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని గాదె సత్యం విమర్శించారు. గత రెండు దశాబ్దాలుగా తమ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చకు బీజేపీ నాయకులు సిద్ధమైతే తాము కూడా సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం దివాకర్‌రావు చేసిన కృషిని ఎవరూ మర్చిపోవద్దని అన్నారు. అప్పటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతుల ప్రయోజనాల కోసం ఆయన పాదయాత్ర చేపట్టి ప్రాజెక్టు ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విలువ రూ.430 కోట్లుగా ఉన్న సమయంలో వేల కోట్ల అవినీతి జరిగిందని ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. మంచిర్యాల నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని విమర్శించడం బీజేపీ నాయకులకు అలవాటుగా మారిందని ఆరోపించారు. దివాకర్‌రావు హయాంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు బీజేపీ నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో వారం రోజుల పాటు పర్యటిస్తే ప్రతి అభివృద్ధి పనిని డైరీలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మంచిర్యాలలో అభివృద్ధికి దివాకర్‌రావు కేరాఫ్ అడ్రస్ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నియోజకవర్గానికి ఏమి చేశారో బీజేపీ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకుని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థను బలోపేతం చేస్తున్నాం

**రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా**




**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా విద్యాధికారులు, మండల విద్యాధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్, ఎస్ సి ఆర్ టి సంచాలకులు జి.రమేష్ ,ఎ ఎస్ పి డి శ్రీహరి లతో పాటు విద్యార్థుల నమోదులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల గత విద్యా సంవత్సరం కంటే 10 శాతం విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, మంచిర్యాల జిల్లా 96.16 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. సమాజం దిశను మార్చే ప్రభావవంతమైన విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, తద్వారా క్షేత్రస్థాయి ఉపాధ్యాయుడు నుండి జిల్లా విద్యాధికారి వరకు అందరి సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ఐఈఎంఐ వ్యవస్థ అభివృద్ధిలో అవలంబించిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలు, పాటించిన ప్రత్యేక వ్యూహాలు, నిర్వహించిన వినూత్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని ప్రజాప్రతి నిధులతో విద్యా శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల తల్లిదండ్రులలో నమ్మకం కలిగి మంచిర్యాల జిల్లాలో 4 వేల 9 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల లో చేరారని తెలిపారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల బాలిక ల వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో విద్యార్థుల చేరికలు అధికంగా జరిగాయని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకోవడం వలన ప్రాథమిక పాఠశాలలు, ప్రీ ప్రైమరీ పాఠశాలలలో నమోదు పెరగడం, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిన సందర్భంలో యు - డైస్ లో విద్యార్థుల రికార్డు బదిలీ కొరకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ, పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండ లాల వారీగా లక్ష్యాన్ని, బాధ్యతల ను కేటాయించి పర్యవేక్షించడంతో పాటు లోపాలను సరిదిద్దడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలలో 5వ తరగతిలో ఉన్న విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను స్వయంగా దగ్గరుండి సమీప ప్రాథమికోన్నత/ఉన్నత పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నా మని, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాల లో 7వ /8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత పాఠశాలల లో చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2025-26 లో అత్యధిక విద్యార్థుల నమోదు చేసిన పాఠశాలల ప్రధానోపా ధ్యాయులచే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో చర్చించడం, ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న కార్యక్రమాలు, అందుతున్న సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల సమావేశంలో అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా అత్యధిక విద్యార్థుల నమోదు సాధ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల జిల్లా విద్యాధికారులు, 630 మంది మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల వేతనం చెల్లించాలి**

**నస్పూర్, భీమారం ఎంఈఓ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన**



**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించకుండా, ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులతోనే యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని కోరుతూ గురువారం నస్పూర్, భీమారం మండలాల్లోని ఎంఈఓ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గత 15 నుంచి 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు నాణ్యమైన భోజనం వండి పెడుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు వేతనాలు పెంచకపోగా, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి విద్యార్థులకు భోజనం అందిస్తున్న వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన నిర్వహణను అప్పగించడం వల్ల కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచుతున్న స్కావెంజర్లకు కూడా ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని రంజిత్ కుమార్ తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలతో పాటు ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు వేతనాలు అందకపోవడంతో వారు కుటుంబ పోషణకు, రోజువారీ ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మదనమ్మ, సరిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే నెలకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రస్తుతం వేతనాలు పెంచకుండా మధ్యాహ్న భోజన పథకాన్ని సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేయడం కార్మికులను ఉపాధి నుంచి దూరం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని కార్మికులతోనే మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి, ప్రజాప్రతి నిధులు స్పందించి మధ్యాహ్న భోజన నిర్వహణను యథావిధిగా కార్మికులతోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సవిత, కార్మికులు లక్ష్మి, సుశీల, శంకరమ్మ, నాగమణి, భీమక్క, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండాలి

## దోమల వృద్ధికి నిల్వ నీరే ప్రధాన కారణం.. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## సన్‌షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో వాతావరణ మార్పులు, పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వయోవృద్ధులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ వైద్యులు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్డులో ఉన్న వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలోని సన్‌షైన్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో వయోవృద్ధులతో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు వైద్యులు, వైద్య సిబ్బంది బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, నడుం నొప్పులు తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వృద్ధులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, తాగునీటిని కాచి లేదా వడకట్టి తాగాలని, అధికంగా ఉప్పు వినియోగించకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచించారు. వర్షాలు కురిసిన తరువాత ఇళ్ల చుట్టూ, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి అధికమవుతుందని వైద్యులు వివరించారు. కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, ప్లాస్టిక్ వస్తువులు, పూల కుండీలు, నీటి తొట్టెలు తదితర వాటిలో నీరు నిలిచిపోతే దోమలు గుడ్లు పెడతాయని తెలిపారు. నిల్వ నీటిలో దోమల లార్వాలు పెరిగి కొద్ది రోజుల్లోనే దోమలుగా మారుతాయని వివరించారు. అందువల్ల ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటి తొట్టెలను మూతలతో కప్పి ఉంచాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర వ్యర్థాలను తొలగించాలని సూచించారు. డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడంతో పాటు పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో కలుషిత నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీటిని తప్పనిసరిగా కాచి లేదా వడకట్టి



వినియోగించాలని, బయట ఆహారం తీసుకోవడం తగ్గించాలని వైద్యులు సూచించారు. వర్షంలో తడిసిన వెంటనే దుస్తులు మార్చుకోవాలని, శరీరాన్ని పొడిగా ఉంచుకోవాలని తెలిపారు. జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన నీరసం తదితర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మోకాళ్లు, నడుం నొప్పులతో బాధపడుతున్న వృద్ధులకు ఫిజియోథెరపీ ద్వారా నొప్పులను ఎలా తగ్గించుకోవచ్చో వైద్యులు ప్రత్యక్షంగా చేసి చూపించారు. వృద్ధులు ఎలాంటి వ్యాయామాలు చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ మందులను వైద్యుల సూచన మేరకు వినియోగించాలి అనే విషయాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. వైద్యుల సలహా లేకుండా సొంతంగా మందులు వినియోగించవద్దని సూచించారు. వయోవృద్ధులు తమ ఆరోగ్యంపై అశ్రద్ధ వహించవద్దని, వారి ఆరోగ్య సమస్యల ప్రభావం కుటుంబ సభ్యులపై కూడా పడుతుందని తెలిపారు. అవసరమైనప్పుడు తప్పకుండా వైద్యులను సంప్రదించి, వారు సూచించిన విధంగా మందులను సకాలంలో వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కె. అశోక్ కుమార్, హెల్త్ కోఆర్డినేటర్ అల్లాడి శ్రీనివాస్, హెచ్ఈఓ ఏ. లక్ష్మమ్మ స్వామి, హెచ్ఈఓ ఎన్. శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు ఏ. అంజలి, సునంద దీక్షిత ల్గొన్నారు. వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్. రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన బస్టాండ్ వద్ద పశువుల సంచారం

## ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు..

## పట్టించుకోని అధికారులు



**ఆసిఫాబాద్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గోమాతలు, ఇతర పశువులు పెద్ద సంఖ్యలో రోడ్లపై సంచరిస్తుండటంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ పరిసరాల్లో తరచూ పశువులు రోడ్డుపైకి రావడంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు వెళ్లే సమయంలో పశువులు అడ్డుగా నిలుస్తుండటంతో ప్రమాద భయం నెలకొంది. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పశువులు రోడ్డుపై సంచరించడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పశువులను ఇళ్లలో ఉంచకుండా రోడ్లపైకి వదిలేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, పశు సంరక్షకులు ప్రత్యేక దృష్టి సారించి రోడ్లపై సంచరిస్తున్న పశువులను నియంత్రించాలని, యజమానులకు అవగాహన కల్పించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్ వద్ద పశువుల సంచారాన్ని అరికట్టి ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

## అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకుంటున్న సైబర్ మోసగాళ్లు

## మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** వ్యక్తిగత సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. సైబర్ నేరగాళ్లు అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కాతిరంగా సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఉద్యోగ సంబంధిత సమాచారం, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలక సమాచారం ఉంటుందని తెలిపారు. ఈ సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళితే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీసుల పేరుతో అరెస్ట్ చేస్తామని బెదిరించడం, పిల్లలు నేరంలో చిక్కుకున్నారని చెప్పి భయపెట్టడం వంటి పద్ధతులతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అలాగే లాటరీలు, భారీ లాభాల పేరుతో ఆశ చూపిస్తూ ప్రజలను బుట్టలో వేసుకుంటున్నారని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దని డీసీపీ సూచించారు. రూ.1,000 పెట్టుబడితో నెలలో రూ.3,000 లాభం వంటి అసాధారణ ఆఫర్లను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్



మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. 1930కు ఫోన్ చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించాలని డీసీపీ కోరారు. కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఈపీఎఫ్ బిల్లు 2025పై ప్రధాన కార్యాలయం స్పష్టత

## కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత పెన్షన్ పథకాల పునర్వ్యవస్థీకరణ

**మంచిర్యాల, 13, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయం నుంచి ఈ నెల 11న జారీ చేసిన ఫిర్యాదు సమాధానంలో కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ బిల్లు--2025, కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 పునర్వ్యవస్థీకరణ, కనీస పెన్షన్, పెన్షన్ ఫండ్‌కు అదనపు నిధుల సమీకరణ, పెన్షన్ సమీక్ష తదితర అంశాలపై కీలక వివరాలను వెల్లడించింది.

**పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు తుది పరిశీలన.....**

కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ బిల్లు--2025 ప్రస్తుతం పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు మంత్రిత్వ శాఖ, సమర్థ అధికారుల స్థాయిలో తుది పరిశీలన, సమీక్ష దశలో ఉన్నట్లు ప్రధాన కార్యాలయం స్పష్టం చేసింది. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిందని అధికారిక సమాధానంలో ఎక్కడా పేర్కొనలేదు.

**కొత్త చట్టం తర్వాత పెన్షన్ పథకాల పునర్వ్యవస్థీకరణ......**

ప్రతిపాదిత కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం అమల్లోకి వచ్చిన అనంతరం కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌తో పాటు అనుబంధ పథకాలన్నింటినీ కొత్త చట్టబద్ధ వ్యవస్థకు అనుగుణంగా సమగ్రంగా పునర్వ్యవస్థీకరించనున్నట్లు పేర్కొన్నారు. అంటే ప్రస్తుతం అమల్లో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998ను వెంటనే మార్చడం కాకుండా, కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదన ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**పెన్షన్ ఫండ్ స్థిరత్వంపై నిపుణుల కమిటీ........**


పెన్షన్ ఫండ్ దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని పరిశీలించేందుకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రధాన కార్యాలయం వెల్లడించింది. ఈ కమిటీకి కోల్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అధ్యక్షత వహిస్తుండగా, కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక విభాగాల డైరెక్టర్లు, ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రతినిధి, ట్రేడ్ యూనియన్ ప్రతినిధి, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కమిషనర్, ఒక యాక్చువరీ నిపుణుడు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు.

**కనీస పెన్షన్ రూ.1,000........**

కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 నిధి ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్ల మధ్య కూడా అన్ని జీవిత భాగస్వామి పెన్షనర్లు, వికలాంగ పెన్షనర్లు, కనీసం 30 సంవత్సరాల పెన్షన్‌యోగ్య సేవ పూర్తి చేసి పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు నెలకు కనీసం రూ.1,000 పెన్షన్ అమలు చేసినట్లు అధికారిక సమాధానంలో పేర్కొన్నారు.

**పెన్షన్ ఫండ్‌కు అదనపు నిధుల సమీకరణ........**

పెన్షన్ ఫండ్ ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును అధిగమించేందుకు




పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 కింద పెన్షన్ చందాను ఉద్యోగి వాటా 7 శాతం, యజమాని వాటా 7 శాతంగా పెంచినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నుంచి అదనపు నిధుల సమీకరణకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదనంగా నాన్--కోకింగ్ బొగ్గుపై టన్నుకు రూ.20, కోకింగ్ బొగ్గుపై టన్నుకు రూ.10 చొప్పున పెన్షన్ ఫండ్‌కు నిధులు సమకూర్చే విధానం ఉన్నట్లు తెలిపారు.

**ప్రతి మూడేళ్లకోసారి పెన్షన్ సమీక్ష.........**

కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998లోని పేరా 22 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి యాక్చువరీ ద్వారా పెన్షన్ ఫండ్‌ను సమీక్షిస్తారని ప్రధాన కార్యాలయం తెలిపింది. భవిష్యత్తులో పెన్షన్ పెంపు అంశం ఫండ్ ఆర్థిక సామర్థ్యం, చెల్లింపుల సామర్థ్యం ఆధారంగా నిర్ణయించబడుతుందని స్పష్టం చేసింది.

**పెన్షనర్లలో ఆసక్తి...................**

ప్రధాన కార్యాలయం ఇచ్చిన ఈ సమాధానంతో కోల్ మైన్స్ పెన్షనర్లు, ఉద్యోగులు, కార్మిక సంఘాల్లో నెలకొన్న పలు సందేహాలకు కొంత స్పష్టత వచ్చినట్లయింది. ముఖ్యంగా కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ బిల్లు--2025 ఇంకా తుది పరిశీలన, సమీక్ష దశలోనే ఉందని అధికారికంగా వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినట్లు ఈ సమాధానం నిర్ధారించడం లేదని స్పష్టమవుతోంది. అలాగే కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998ను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదన మాత్రమే ప్రస్తుతం ఉన్నట్లు ప్రధాన కార్యాలయం సమాధానం ద్వారా వెల్లడైంది. పెన్షన్ పెంపుపై తుది నిర్ణయం పెన్షన్ ఫండ్ ఆర్థిక స్థితి, భవిష్యత్ చెల్లింపుల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని పేర్కొనడం గమనార్హం.

## అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో విజయ వాహిని ఎన్జీవో జోక్యాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ

అంగన్వాడి టీచర్ల లతో కలిసి సిడిపిఒకు వినతి పత్రం సమర్పించిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. త్రివేణి:



**ఆగస్టు13,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం లోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో విజయవాహిని ఎన్జీవో జోక్యాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీఓ హేమలతకు అంగన్వాడి టీచర్లతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. త్రివేణి మాట్లాడుతూ, కౌటాల మండలంలోని ముత్యంపేట మరియు కౌటాల సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు గత కొంతకాలంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సేవలను నిరంతరం ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో విజయవాహిని ఎన్జీవో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ జోక్యాన్ని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, లబ్ధిదారులకు సేవలు అందించడం వంటి బాధ్యతలను అంగన్వాడీ సిబ్బంది సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తమ విధుల్లో ఇతర ఎన్జీవో సంస్థల జోక్యం లేకుండా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు యథావిధిగా విధులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముత్యంపేట, కౌటాల సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో విజయవాహిని ఎన్జీవో జోక్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ సిబ్బ ందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీడీపీఓకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు నాయకులు ఉమాదేవి, అర్చన, హేమలత, రమాదేవి, శ్యామల, జిజాబాయి, శకుంతల, మోక్ష, మల్లక్క తదితరులు పాల్గొన్నారు.

## బిడ్ వేసి చేతులెత్తేసిన బిల్డర్.. రూ.5 కోట్లు లాస్

**హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనం సృష్టిస్తూ కోకాపేట ప్లాట్ నంబర్ 17లో 4.59 ఎకరాల భూమికి ఎకరాకు రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ వేసిన వజ్రా కన్‌స్ట్రక్షన్స్ చెల్లింపులు చేయలేకపోయింది. దీంతో వేలం నిబంధనల ప్రకారం హెచ్ఎండీఏ సదరు సంస్థ చెల్లించిన రూ. 5 కోట్ల ఈఎమ్‌డీ డిపాజిట్‌ను జప్తు చేసింది. ప్రీ-లాంచ్ విక్రయాల ద్వారా నిధులు సమీకరించాలనే వ్యూహం ఫలించకపోవటంతో భూమితో పాటు డిపాజిట్‌నూ సదరు సంస్థ కోల్పోయింది. కాగా, ఈ భూమిని మళ్లీ వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన కోకాపేట నియోపొలిస్ భూముల వేలంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వేలంలో రికార్డు స్థాయిలో భారీ బిడ్ వేసి ప్లాట్‌ను దక్కించుకున్న వజ్రా కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్ణీత గడువులోగా నిధులు చెల్లించలేక చేతులెత్తేసింది. దీంతో వేలం నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ.. హెచ్ఎండీఏ సదరు నిర్మాణ సంస్థ భద్రతా డిపాజిట్‌గా చెల్లించిన రూ. 5 కోట్ల అర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి)ని జప్తు చేసింది.కోకాపేట ప్లాట్ నంబర్ 17లోని 4.59 ఎకరాల భూమికి వజ్రా కన్‌స్ట్రక్షన్స్ ఎకరాకు ఏకంగా రూ. 136.50 కోట్ల చొప్పున బిడ్ దాఖలు చేసి భూములు దక్కించుకుంది. ఈ లెక్కన ఆ భూమి మొత్తం విలువ రూ. 626 కోట్లకు పైగానే ఉంటుంది. అయితే, భూమి కొనుగోలుకు అవసరమైన పూర్తి ఆర్థిక ఇన్వెస్ట్‌మెంట్ సొంతంగా లేనప్పటికీ.. ప్రాజెక్టు ప్రకటించి ప్రీ-లాంచ్, ఓపెన్ టు పబ్లిక్ విక్రయాల ద్వారా కొనుగోలుదారుల నుంచి ముందస్తుగా నిధులు సమీకరించి ప్రభుత్వానికి చెల్లించవచ్చని ఆ సంస్థ భావించింది

## మాస్ డ్యాన్స్‌తో షేక్ చేస్తున్న ప్రీతిరెడ్డి

**హైదరాబాద్ :** ఎక్స్ మినిస్టర్ మల్లారెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన ఏం మాట్లాడినా సరే సంచలనంగానే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆయన చేసే కామెంట్లు.. వేసే డ్యాన్సులు.. ఇవన్నీ కూడా ట్రెండింగ్లో ఉంటాయి. మల్లారెడ్డి మాత్రమే కాదు.. ఇప్పుడు ఆయన కోడలు కూడా మామ చూపించిన దారిలోనే నడుస్తున్నట్టు తెలుస్తోంది.మల్లారెడ్డికి ఇద్దరు కుమారులు. అందులో భద్రారెడ్డి సతీమణి ప్రీతి రెడ్డి. ఈమె మల్లారెడ్డి విద్యాసంస్థలను పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈమెకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండడం చాలా ఇష్టం. సోషల్ కార్యక్రమాలు కూడా చేపడుతూ ఉంటారు. మల్లారెడ్డి తరహాలోనే కామెంట్లు చేస్తూ ఉంటారు. ఈమె మాట్లాడే మాటలు.. చేసే డ్యాన్సులు ఆసక్తికరంగా ఉంటాయి. అప్పట్లో ఈమె తన మామతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. చాలాసేపు మాట్లాడుకున్నారు. అప్పట్లోనే ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతుందని వార్తలు వచ్చాయి.గత ఏడాది బోనాల వేడుకలు జరిగినప్పుడు బిజెపి ఎంపీ.. కేంద్రమంత్రి బండి సంజయ్ తో కలిసి ఆమె కార్యకర్త ఇంటికి వెళ్లారు. అక్కడ భోజనం కూడా చేశారు. ఈమె పేరు మీద అక్కడి బిజెపి కార్యకర్తలు ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. దీంతో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని ప్రచారం జరిగింది.

# ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయం పెంపునకు చర్యలు

## పంట వైవిధ్యీకరణపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష

## లక్ష్యాలకు అనుగుణంగా విస్తీర్ణం పెంచాలని అధికారులకు ఆదేశం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 13, (ప్రజాజ్యోతి)** జిల్లాలో సాంప్రదాయ పం టలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభదాయకమైన పంటల సాగును ప్రోత్సహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ముమ్మరం చేసింది. పంట వైవిధ్యీకరణలో భా గంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల సంర క్షణకు అనుకూలమైన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అను వైన మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించా రు. రైతులు సంప్రదాయ పంటల నుంచి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లేలా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని స్పష్టంచేశారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాం కేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు, దీర్ఘకాలి క ఆదాయ అవకా శాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు.




వ్యవసాయ, ఉద్యానవ న శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో విశ్వాసం పెంపొందించా లని,నిర్దేశిత మండలాల్లో తోటల స్థాపనను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.సందీప్ కుమార్, ఉద్యానవన అధికారులు క్రాంతి కుమార్, అలేఖ్య, మండలాల వ్యవసాయ, ఉద్యానవన విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది తమ బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హరిత హెచ్చరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి, విధులకు హాజరవుతున్న తీరును ఆరా తీశారు. కార్యాలయంలో సిబ్బంది పనితీరు, హాజరు, సమయపాలన తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయానికి విధులకు హాజరై, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన



బాధ్యత అని పేర్కొన్నారు.అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యాలయాల్లో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన పని విధానం తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల నిర్వహణపై మరోసారి స్పష్టమైన సందేశం వెళ్లింది. అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ కు తమిళనాడు క్లియర్

**చెన్నై :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై తమిళనాడు శాసనసభ అత్యంత ప్రాధాన్యత కలిగిన తీర్మానాన్ని ఆమోదించింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే స్థానాల సంఖ్యను పెంచితే దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుందనే ఆందోళనలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం మూడు స్పష్టమైన డిమాండ్లను సభ ముందుకు తెచ్చి ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది.తీర్మానంలో పొందుపరిచిన ప్రధాన ప్రతిపాదనల ప్రకారం? ప్రస్తుతం అమల్లో ఉన్న 1971 జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల కేటాయింపు నిష్పత్తిని యథాతథంగా కొనసాగించాలి. ఒకవేళ అనివార్య కారణాల వల్ల స్థానాల సంఖ్యను పెంచాల్సి వస్తే, ఆ పెంపును కూడా 1971 నాటి జనాభా నిష్పత్తి ప్రకారమే చేపట్టాలి. జనాభా నియంత్రణ , సామాజిక-ఆర్థిక అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు తమిళనాడుతో పాటు ఇతర దక్షిణ భారత రాష్ట్రాలను శిక్షించేలా పార్లమెంటరీ స్థానాల సంఖ్యను తగ్గించకూడదనేది మరో కీలక డిమాండ్.అంటే, మూడింటిలో ఏ డిమాండ్ చూసినా.. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య శాతాన్ని భవిష్యత్తు పునర్విభజనలోనూ ఖచ్చితంగా కాపాడాలనేదే తమిళనాడు ప్రభుత్వ స్పష్టమైన వైఖరి. ప్రస్తుతం ఉన్న స్థానాల నిష్పత్తిని యథాతథంగా కొనసాగించడం లేదా లోక్‌సభ స్థానాలు పెరిగినా.. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆయా రాష్ట్రాలకు ఎంత శాతంలో ప్రాతినిధ్యం ఉందో అదే శాతాన్ని కొనసాగించేలా పెంపు నిర్ణయించాలని స్పష్టం చేస్తోంది.కేంద్ర ప్రభుత్వం కూడా భవిష్యత్తులో స్థానాల పెంపు ఏ విధంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా సమతుల్యత పాటిస్తామని చెబుతోంది. అందుకే ఈ తీర్మానం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే డెలిమిటేషన్ ప్రక్రియలో జనాభా నియంత్రణ సాధించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగబద్ధమైన హామీలు, రక్షణలు కల్పించాలని తమిళనాడు అసెంబ్లీ ద్వారా కేంద్రానికి గట్టి సందేశం పంపారు

## మారనున్న కేబీఆర్ పార్కు రూపు రేఖలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ ప్రజలకు మరో సూపర్ న్యూస్. నగరంలో ప్రముఖ పార్క్‌గా ప్రసిద్ధి పొందిన కేబీఆర్ పార్క్ వద్ద రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ఈ పార్క్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి ముందడుగు వేసింది. మొత్తం 14 నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఏడు ప్రధాన కూడళ్ల వద్ద ఈ నిర్మాణాలు జరగనున్నాయి. మొన్నటివరకు కోర్టు కేసులు, భూసేకరణ ప్రక్రియ వల్ల కొంత జాప్యం జరగగా.. ఇప్పుడు అవన్నీ తొలగిపోయాయి. దీంతో అధికారులు ప్రక్రియను మరింత వేగవంతం చేశారు. రెండేళ్లల్లో పనులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరతగతిన పూర్తి చేయాలని భావిస్తున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 నుంచి కేబీఆర్ పార్క్ రోడ్డు మధ్య నాలుగు లైన్ల ఫ్లైఓవర్ ఉంటుంది. ఇక పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపుకు 3 లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇక మహారాజా అగ్రసేన జంక్షన్ నుంచి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 వైపు 2 లైన్ల ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇక ఫిల్మ్ నగర్-బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 మధ్య 2 లైన్లతో కూడిన ఫ్లైఓవర్ ప్రతిపాదించారు. అలాగే జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్-జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 మధ్య 2 లైన్ల ఫ్లైఓవర్ ఉంటుంది. ఇక వీటితో పాటు మొత్తం 6 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు 2 లైన్ల అండర్ పాస్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి ఫిల్మ్ నగర్ వైపు ఒక అండర్ పాస్, ఎల్వీ ప్రసాద్ నుంచి పంజాగుట్ట వైపు 3 లైన్ల అండర్ పాస్, రోడ్డు నెంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ వరకు ఒక అండర్ పాస్ ఉంటుంది.దాదాపు ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ.1090 కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. వీటిల్లో నిర్మాణ పనుల కోసం రూ.699.75 కోట్లు ఖర్చు కానుండగా.. భూసేకరణ ప్రక్రియ కోసం రూ.390 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నారు. ఉక్కు వంతెనల నిర్మాణం వల్ల భూసేకరణ ఖర్చు తగ్గుతుందని, తక్కువ స్థలంలోనే పనులు చేపట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే కేబీఆర్ పార్క్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ తగ్గుతుంది. సిగ్నల్ ఫ్రీ జర్నీ వాహనదారులకు లభించనుంది. హైటెక్ సిటీ, ఫిల్మ్ నగర్ వె?పు వెళ్లేవారు వేగవంతంగా చేసుకోవచ్చు.

## బండికి కీలక బాధ్యతలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏలాగైనా అధికార పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ పావులు కదుపుతోంది. ఈ క్రమంలోనే రాబోయే అసెంబ్లీ సమరానికి పార్టీని సిద్ధం చేసేందుకు నేతృత్వంలో మార్పులు ఉంటాయా, లేక ప్రస్తుత సారథ్యాన్నే కొనసాగిస్తారా అనే అంశం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును తప్పించి, గతంలో పార్టీని పరుగులు తీటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.రాజకీయ వర్గాల్లో బండి సంజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, బీజేపీ జాతీయ నాయకత్వం నుంచి మాత్రం నాయకత్వ మార్పుపై స్పష్టమైన సంకేతాలేవీ వెలువడలేదు. షెడ్యూల్ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2028లో జరగాల్సి ఉంది. ఒకవేళ కేంద్రం ప్రతిపాదిస్తున్న 'జమిలి' విధానం అమల్లోకి వస్తే, ఇవి 2029 మే లేదా జూన్ నాటికి మారే అవకాశం ఉంది. ఈ లెక్కన ప్రస్తుత అధ్యక్షుడు రాంచందర్ రావు పదవీకాలం ఇంకా సుమారు రెండేళ్లకు పైగా ఉంది. ఎన్నికలకు ఇంకా తగినంత సమయం ఉన్నందున, ఇప్పుడు హడావుడిగా అధ్యక్షుడిని మార్చడం వల్ల పార్టీలో నూతన అసంతృప్తులు, సమన్వయ లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో కేవలం బండి సంజయ్ మాత్రమే కాకుండా మరికొందరు అగ్రనేతలు కూడా ఉన్నారు. తెలంగాణలో బీజేపీని దూకుడుగా ముందుకు తీసుకెళ్లిన అనుభవం బండి సంజయ్ కి ఉంది. కార్యకర్తల్లో ఉన్న విపరీతమైన క్రేజ్, అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలరనే నమ్మకం ఆయనకు సానుకూల అంశాలు. ఇక ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు కూడా పార్టీ అధ్యక్ష పీఠం ఆశిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మంచి పట్టున్న ఈ సీనియర్ ఎంపీలు కూడా అధ్యక్ష